జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 28-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 137 పేజీలు: 8 వెల : రూ.7



# జీడి రైతుకు.. ఏదీ గుర్తింపు?



- ✱ పలాస జీడిపప్పుకు అంతర్జాతీయ గుర్తింపు
- ✱ తిరుమల లడ్డూ ప్రసాదానికి రోజుకు మూడు వేల టన్నులు
- ✱ జీడి వ్యాపారులు సిండికేట్
- ✱ 80 కేజీల బస్తా రూ.8 వేల నుంచి రూ.10వేల లోపే కొనుగోలు
- ✱ పరిశ్రమ యజమానులకు, వ్యాపారులకే గిట్టుబాటు
- ✱ ఉద్దానం జీడిరైతుకు మాత్రం అందని గిట్టుబాటు ధర
- ✱ దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న జీడి రైతులు
- ✱ హామీలకే పరిమితమవుతున్న పాలకులు

**పలాస, సెప్టెంబర్ 27(వార్త):**
ఉద్దానం జీడి పప్పుకు అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి.. తిరుమల వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదానికి సైతం పలాస నుంచే జీడి పప్పు వెళుతుంది.. ఇదంతా చెప్పుకోవడానికి బాగానే ఉన్నా.. జీడిని సాగు చేస్తున్న రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. దశాబ్దాలుగా జీడి రైతులు, రైతు సంఘాల నాయకులు గిట్టుబాటు ధర కోసం పోరాటాలు, ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు చేస్తున్నా, నేతలకు వినతులు ఇస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా ఉద్దానం జీడి రైతుల తలరాతలు మారడం లేదు. ఎన్నికల ముందు నేతలు గిట్టుబాటు ధరపై హామీలు ఇస్తున్నారే తప్ప అమలు చేయడం లేదు. 80కేజీల జీడిపిక్కల బస్తా రూ.16వేలు ఇవ్వాలని జీడి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రూ.12వేలు మాత్రమే ఇస్తోంది. జీడి వ్యాపారులు, పరిశ్రమల యజమానులు సిండికేట్ కావడంతో 80 కేజీల బస్తాను రూ.8వేలు నుంచి రూ.12వేలు లోపే కొనుగోలు చేస్తోంది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఉద్దానం ప్రాంతంలో సుమారు 350 వరకూ జీడి పరిశ్రమలు ఉన్నాయి. అలాగే గ్రామాల్లో నాలుగైదు చొప్పున మినీ జీడి పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమల్లో సుమారు 30వేల మందికి పైగానే కార్మికులు పనిచేస్తున్నారు. కిలో జీడిపప్పు నెంబర్ వన్ క్వాలిటీ రూ.1200 వరకూ ధర పలుకుతోంది. కేరళ మాదిరిగా జీడి బోర్డును ఏర్పాటు చేయాలని, జీడి పిక్కల 80కేజీల బస్తా రూ.16వేలుకు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లోనే కొనుగోలు చేయాలని రైతులతో పాటు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇక్కడి వ్యాపారులు తక్కువ రేటుకు పిక్కలు వస్తాయన్న ఆశతో మలేషియా, దక్షిణాఫ్రికా తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. విదేశీ పిక్కలతో స్థానిక జీడి రైతులు కుదేలవుతున్నారు. అయితే విదేశీ జీడి పిక్క పొట్టిగా ఉండడంతో వాటికి పెద్దగా డిమాండ్ లేదు. ఉద్దానం జీడిపప్పు మంచి నాణ్యతతో కూడి ఉంటుంది. 20 ఏళ్ల కిందట తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో ఉద్దానం జీడిపప్పునే వాడేవారు. ఆ తర్వాత విదేశీ పిక్కలు రావడం వాటిని కొందరు వ్యాపారులు తిరుమలకు పంపించడంతో నాణ్యత లేదని అక్కడి అధికారులు తిరిగి పంపించేశారు. 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఉద్దానం జీడిపప్పును తిరుమల పంపిస్తున్నారు. రోజుకు మూడు టన్నుల పప్పు తిరుమలకు పంపించాల్సివుంది. అయితే అంత పప్పు ఇక్కడ లేదని, ఏవిధంగా టెండరు దక్కించుకున్న వ్యాపారి తిరుమలకు పంపిస్తారో చూడాల్సివుంది.





## అడ్డదారిలో తరలింపు

కొందరు జీడి వ్యాపారులు అడ్డదారిలో పప్పును తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. కాశీబుగ్గకు దగ్గరలో ఉన్న కోసంగిపురం జంక్షన్ కేంద్రంగా జీడిపప్పు అక్రమ ఎగుమతులు జరుగుతున్నాయి. కొందరు వ్యాపారులు కాశీబుగ్గలోని జీడిపరిశ్రమల నుంచి పప్పును వ్యాన్లు, ఆటోల ద్వారా కోసంగిపురం జంక్షన్‌కు తీసుకువెళుతున్నారు. అక్కడి నుంచి ప్రైవేటు వాహనాల ద్వారా జీడిపప్పు విశాఖ పట్నం విజయవాడ తదితరుల ప్రాంతాలకు ఎటువంటి రశీదులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారు. పలాస నుంచి వెళుతున్న ప్రైవేట్ ట్రావెలర్స్‌లో నిత్యం పెద్ద ఎత్తున జీడిపప్పు తరలిపోతోంది. దీనివల్ల రోజుకు లక్షలాదిరూపాయల ట్యాక్స్‌ను ప్రభుత్వానికి ఎగనామం పెడుతున్నారు. దీనిపై కొందరు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు కూడా చేశారు. అయితే సంబంధిత అధికారులకు నెలవారీ మామూళ్లను వ్యాపారులు కొందరు ఇస్తుండడంతో వారు ఈ తతంగంపై కన్నెత్తి చూడడం లేదు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## కేజీబీవీలో బోధన సిబ్బంది పోస్టులకు దరఖాస్తులాహ్వానం

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 27 (వార్త):** కేజీబీవీలో ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది పోస్టులకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నామని, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సమగ్ర శిక్ష ఏపీసీ తిరుమల చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నామన్నారు. విజిటి-3, సీఆట్-13, వార్డెన్-3, పార్ట్ టైం టీచర్-16 అకౌంటెంట్-3 పోస్టులు ఉన్నాయన్నారు. మహిళా అభ్యర్థులు తమ ఆన్ లైన్ దరఖాస్తులను apkgbv.apcfss.in వెబ్ సైట్ ద్వారా రూ.250 చెల్లించి అక్టోబరు 10వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ / ఫిజకల్ దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు 18-42 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు ఐదేళ్ల పాటు, మాజీ సైనిక ఉద్యోగినులకు మూడు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు వయోపరిమితి సడలింపు ఉందని ఏపీసీ తిరుమల చైతన్య తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్‌లు నిర్మించండి

### * కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27(వార్త):** ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్‌ల నిర్మాణం చేపట్టాలని, ఆర్పి డబ్ల్యుడి చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం చేపట్టిన ఆర్పిడబ్ల్యుడి యాక్ట్ అమలు సమావేశంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు కవిత జిల్లాలో



జరుగుతుందన్నారు. సామాజిక భద్రత పింఛన్లు డి.ఆర్.డి.ఎ ద్వారా డిఫరెంట్లీబుల్డ్, ట్రాన్స్ జెండర్, సీనియర్ సిటిజన్లకు సామాజిక భద్రత పెన్షన్లు మంజూరు చేయబడు తున్నాయన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు అమలవుతున్న విభిన్న ప్రతిభావంతులు, ట్రాంజెండర్, వయోవృద్ధుల వివరాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడుతో కలసి సమీక్షించారు. జిల్లాలో సీనియర్ సిటిజన్ చట్టం అమలు గురించి సీనియర్ సిటిజన్ సంఘ నాయ కులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలలో అవ గాహన అవసరమన్నారు. చట్టం అమలుపై అవగా హన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్ వైద్య ఆరోగ్య శాఖలో చట్టం అమలుపై ఆరాతీయగా సీనియర్ సిటిజన్ సంఘ నాయకులకు అమలు అవుతుందన్నారు. సీనియర్ సిటిజన్ చట్టం అమలుపై ప్రతి పీహెచ్సీ, సిహెచ్సీల్లో అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా మీడియా కూడా ఈ ప్రచారానికి సహకరించాలన్నారు. జిల్లాలో వృద్ధా శ్రమాలపై ఆరా తీశారు. వృద్ధాశ్రమాల ఏర్పాటుకు సంబంధించిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ ప్రభు త్వ శాఖలలో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కింద నాలుగు శాతం బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం మాట్లాడుతూ జిల్లాలో ఈ చట్టం అవగాహన కల్పించ డంలో వెనుకబడి ఉన్నామన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రజల్లో ఆలోచనా విధానం మారాల న్నారు. జిల్లాలో వృద్ధాశ్రమాలు ఏవి రిజిస్ట్రేషన్ కాలేదన్నారు. దివ్యాంగులలో రెండు మూడు అసోసియేషన్ మళ్లీ ఒక యూనిటీగా ఏర్పడాలన్నారు. సమావేశంలో సీనియర్ సిటిజన్లకు ఒక భవనం మంజూరు చేయాలని, ఆర్టిసిలో, కోవెలల్లో ప్రత్యే కంగా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వయో వృద్ధులు, దివ్యాంగుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ ఆర్ టి సి అధికారులకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటుతో పాటు డిస్ప్లే బోర్డు లు ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దివ్యాంగ సభ్యులు మాట్లా డుతూ జిల్లాలో దివ్యాంగులు పక్క జిల్లాలకు వెళ్లి చదువుకుంటున్నారని ఇక్కడ పాఠశాల ఏర్పాటు, దివ్యాంగులకు ఒక కళ్యాణ మండపం మంజూరు, యూడిఐ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా దివ్యాంగులకు విద్య దూరమవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంజ్ఞ భాషా గోడ ప్రతీని విడుదల చేశారు. అలాగే జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ దివ్యాంగులకు చేపట్టిన జాబ్ మేళాలో ఎంపికైనా వారికీ మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిపిఓ వెంకటే శ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్రామన్, ఆర్.అండ్.బి ఎస్ ఇ జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మీనాక్షి, రిమ్స్ సూపరిం టెండెంట్ డా.షకీలా, డిసిహెచ్ఎస్ డా. కళ్యాణ్ బాబు, బి.సి కార్పొరేషన్ ఈడి గడ్డెమ్మ, డిఎస్పి వివేకానంద రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, స్వీప్ సంస్థ అధ్యక్షులు కె రమణ మూర్తి, ఓల్డ్ ఏజ్ సిటిజన్ ఫార్మ్ సభ్యులు, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బదిరులు, బ్లైండ్ సంఘాల సభ్యులు హాజరయ్యారు.

### స్వాభిమాన్‌కు 41 వినతులు

దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండ లాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుండి జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, దివ్యాం గుల సంక్షేమ శాఖ ఏడి తో కలసి వినతులు స్వీకరిం చారు. స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమానికి 41 వినతులు వచ్చాయి. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్) నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ దివ్యాంగులకు చేపట్టిన జాబ్ మేళాలో ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ పత్రాలు అందజేశారు.



## ఆరోగ్యకర సమాజ ఆవిష్కరణ అందరి బాధ్యత

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 27(వార్త):** వ్యసన విముక్తి శ్రీకాకుళం కోసం, రోడ్డు ప్రమాదాల నివారణకు, ఆరోగ్యకర సమాజానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. శు క్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ ఎస్ పి ఫౌండేషన్ మరియు యునైటెడ్ ఎన్జిఓస్ ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటో తేదీన ఏర్పాటు చేసిన వరల్డ్ మెంటల్ హెల్త్ డే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ శ్రీకాకుళం సాధన మనందరి కర్తవ్యమన్నారు. ఆర్ఎస్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటో తేదీన శ్రీకాకుళం నగరంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ర్యాలీ, అవగాహన సదస్సు విజయవంతం చేసేందుకు తమ వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్షం చేయవద్దని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో యునైటెడ్ ఎన్జిఓస్ ఫోరమ్ చేస్తున్న కృషి మరువరానిదని కొనియాడారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణలో ఎన్జిఓస్ ఫోరమ్ ప్రతినిధులు పొన్నాడ రాజశేఖర్, మణిశర్మ, డాక్టర్ టి.మణికంఠ, దూసి సంతోష్, ఎస్. జోగినాయుడు, నర్మజా తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేస్తాం

### ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి




**పలాస, సెప్టెంబర్27 (వార్త):** మీకోసం కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్వీకరించారు. ప్రజలు వారి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం చూపడానికి జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పరిసర ప్రాంత ప్రజల కోసం శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)' మీకోసం కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సివిల్, అస్తి, కుటుంబ కలహాలపై మొత్తానికి 12 ఫిర్యాదులు అందాయి.

## పలాస లైన్ ఇన్‌స్పెక్టర్‌గా లింగరాజు

పలాస,సెప్టెంబర్ 27 (వార్త): పలాస విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా సప్పట లింగరాజును నియమిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాయని ఈఈ పైడి యోగేశ్వరరావు తెలిపారు. పలాస లైన్ ఇన్స్పెక్టర్ గా ఉన్న గార రాజారావుకు కంచిలికి బదిలీ అయింది. పలాసలో ఇకపై ఎటువంటి విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్నా లింగరాజు 9414198238 నెంబర్‌కు సమాచారం అందజేయాలన్నారు.

## మెప్మా మార్కెట్ ప్రారంభం

**పలాస,సెప్టెంబర్ 27 (వార్త):**పలాస మున్సిపాలిటీలోని కాశీబుగ్గలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా బజార్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం ప్రారంభించారు. బజారులో డ్వాక్రా ఉత్పత్తులను పరిశీలించారు. బ్యాంకు లిం కేజీ ద్వారా రుణాలు పొందిన మహిళలు తాము తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయము కల్పించాలని, డ్వాక్రా బజార్ కోసం స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఆమె వెంట పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరి బాబు, వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గాలి క్రిష్ణ, బడ్డ నాగరాజు, సప్ప నవిన్, సత్యం, రామక్రిష్ణ, గొళ్ళా చంద్రరరావు, సవర రాంబాబు, నాబెల్లి శ్రీను, మెప్మా అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.




# మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం

**గార, సెప్టెంబరు 27 (వార్త):** మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని ఐసీడీఎస్ భవనంలో పోషణ అభిమాన్ మాసోత్సవ కార్యక్రమాలను స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవా ల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు ప్రణాళికలు రూపకల్పన చేశారన్నారు. పోషణ మాసోత్సవాలు విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని వివరించారు. ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ డ్రైవ్, చిన్నారుల బరువులు చూడడం, చిన్నారులకు టీకాలు, గర్భిణుల బరువు చూడడం, పరీక్షలు చేయించడం, పోషకాహారం, తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న రేగులపాడు తప్పెట గుళ్లు ప్రదర్శన

**పలాస, సెప్టెంబర్ 27 (వార్త):** పలాస మండలం రేగులపాడు గ్రామానికి చెందిన తప్పెటగుళ్లు బృందం చిత్తూరు జిల్లా కాణిపాకంలో జరుగుతున్న ప్రత్యేక బ్రహ్మోత్సవంలో ప్రదర్శన ఇచ్చారు. స్వామీ వారి ఊరేగింపులో పీత గంగయ్య ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శన కట్టిపడేసింది.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఆసుపత్రికి కుర్చీలు వితరణ

**టెక్కలి, సెప్టెంబర్ 27 (వార్త):** స్థానిక జిల్లా ఆసుపత్రికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మామిడి రాములు కుర్చీలు అందజేసి తన ఉదారతతో చాటుకున్నారు. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు ఆస్పత్రిలో పర్యటించినప్పుడు ఓపి విభాగంలో రోగులు నేలపైనే ఎదురు చూస్తున్న నేపథ్యంలో కూర్చునేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి మామిడి రాము స్పందిస్తూ శుక్రవారం కుర్చీలను ఆస్పత్రి ఇన్చార్జ్ సూపరింటెండెంట్‌కు అందజేశారు. కార్యక్రమంలో మామిడి నారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి.. కూటమి ప్రభుత్వానికి.. రెండు కళ్లు

*** నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి *వనిత మండలం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'**

**పోలాకి, సెప్టెంబరు 27 (వార్త):** వనిత మండలం గ్రామంలో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. వంద రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటున్నారని తెలిపారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని, అలాగే వనిత మండలం రోడ్డుకి 1.27 లక్షల రూపాయలు మంజూరు చేశామని, త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆర్.మురళీధర్, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రోణంకి కృష్ణంనాయుడు, మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, కురిటి ఈశ్వరరావు, ఎన్ని రమేష్, కాయ రవి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## పర్యాటక ప్రాంతాల పరిశీలన

**మందస, సెప్టెంబరు 27 (వార్త):** శ్రీకాకుళం జిల్లా అటవీశాఖాధికారి యళ్ల సంజయ్ మందస మండలంలోని అటవీ, పర్యాటక కేంద్రాలను పరిశీలించారు. రిజర్వ్ ఫారెస్ట్ భూముల వివరాలను అడిగితెలుసుకున్నారు. వన్యప్రాణులు, కలపను రక్షించాలని ఆదేశించారు. అనంతరం తేలుకుంచి విదేశీ పక్షులను పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. అదేవిధంగా మెండు నగరవనం ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. కాగా, విధుల్లో చేరిన రోజునే డీఎఫ్ పలు ప్రాంతాలను పరిశీలించడం ఆయన పనితనానికి నిదర్శనమని అటవీశాఖ చెబుతోంది. టెక్కలి సబ్ జిల్లా అటవీశాఖాధికారి నాగేంద్రరావు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము, సెక్షన్ ఆఫీసర్లు రాజు, డి.వి.వి.రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం లేకుండా చూడండి



**పాలకొండ, సెప్టెంబరు 27 (వార్త):** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన కోట దుర్గ దసరా నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్వతీపురం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో వీవీ మూర్తి, ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ ప్రసాద్‌లు ఎస్పీ మాధవరెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ కమిటీకి వచ్చే భక్తులకు మంచినీళ్లు, మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయన వెంట పాలకొండ డీఎస్పీ ఎం.రాంబాబు, సీఐ చంద్రమౌళి, ఎస్సై ప్రయాగమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పోలీస్‌క్వార్టర్ నిర్మాణానికి సంబంధించి పాలకొండ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఉన్న స్థలాన్ని పరిశీలించారు.

## స్వర్ణాంధ్ర 2047పై అవగాహన




**మందస, సెప్టెంబరు 27 (వార్త):** హరిపురంలో స్వయంశక్తి సంఘాల మహిళలకు స్వర్ణాంధ్ర 2047పై అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు చింతాడ రామ్మోహనరావు, నారాయణరావులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047కై మీ ఆలోచనలు స్వీకరిస్తున్నామన్న సర్వేపై గ్రామ సంఘంసభ్యులు, స్వయం సహాయక సభ్యులకు సర్వే, ఆవశ్యకత వివరించారు. స్థిరమైన వృద్ధితో కూడిన వ్యవస్థ, ఆర్థిక విధానం, సురక్షిత విధానాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం గౌడబ ప్రసాదరావు, ఎలెచ్ ఏపీఎం ఈశ్వరరావు, సీసీలు తేజ, గణపతి, వీఓఏ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**జలుమూరు, సెప్టెంబరు 27 (వార్త):** కాలానుగుణంగా వస్తున్న వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాకివలస వైద్యాధికారిణి శిరీష తెలి పారు. శుక్రవారం నరసన్నపేట మండలం తామరపల్లి పంచాయతీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. శిబిరంలో 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# మార్చి నాటికి పనులు పూర్తి చేయాలి

### ఉత్తరాంధ్ర ప్రాజెక్ట్‌ల చీఫ్ ఇంజనీర్ సుగుణాకరరావు



**హిరమండలం, సెప్టెంబర్ 27 (వార్త):** వంశధార జలాశయం పనులు మార్చి నాటికి శతశాతం పనులు చేపట్టాలని ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు ఛీఫ్ ఇంజనీర్ ఎస్.సుగుణాకర్‌రావు అన్నారు. శుక్రవారం వంశధార జలాశయం, స్పిల్‌వే పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశధార జలాశయం పనులు ఇప్పటి వరకు 97 శాతం పూర్తయిందన్నారు. వంశధార జలాశయం నింపేందుకు కుడి ప్రధాన కాలువ సమీపంలో నిర్మాణమవుతున్న ఎత్తిపోతల పథకం 30 శాతం మేర పనులు జరిగాయన్నారు. స్పిల్ వే నిర్మాణ పనులు జరిపి గేట్లను అమర్చాలని సూచించారు. నిర్మాణం జరుగుతున్న పనులు వచ్చే ఏడాది మార్చి నెలలోగా శతశాతం పూర్తి చేయాలన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈయన వెంట డిప్యూటి ఎస్ఈ స్వర్ణకుమార్, ఈఈ ఎం.వి.రమణ, డిఈ రవికాంత్, సురేష్, జెఈఈ భరత్‌కుమార్, ఢిల్లేశ్వరరావు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

## వసతిగృహాల తనిఖీ

**హిరమండలం, సెప్టెంబరు 27(వార్త):** మండల కేంద్రంలో అనధికారికంగా నిర్వహిస్తున్న చిన్నారుల వసతిగృహాలపై అధికారులు తనిఖీలు నిర్వహించి, చిన్నారులను సంబంధిత తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం హిల్‌కాలనీలో గ్రేస్ చర్చ్ నిర్వహిస్తున్న బాలల వసతిగృహాన్ని తనిఖీ చేశారు. అక్కడ వసతి పొందుతున్న 21 మంది బాల,బాలికలను సంక్షేమ సమితి పరిశీలించి, అనాధికారికంగా వసతి పొందుతున్నట్లు గుర్తించి వారిని సంబంధిత తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా బాలల రక్షణాధికారి కేవీ రమణబాబు మాట్లాడుతూ జిల్లాలో లైసెన్స్ లేకుండా సంస్థలు గానీ, ప్రైవేటు వ్యక్తులు గానీ బాల బాలికలతో వసతిగృహాలు నడిపినట్లయితే బాలల న్యాయ ఆదరణ, రక్షణ చట్టం 2015, నిబంధనలు 2016 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాలల రక్షణ అధికారులు మెట్ట మల్లేశ్వరరావు, ఐఎల్ నాయుడు, టి.లక్ష్మణరావు, బాలల సంక్షేమ సమితి సభ్యులు వి.రమణమూర్తి ఎం.గన్నెప్పడు, సూపర్‌వైజర్ సుధావాణి, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసన్న, చైల్డ్ హెల్ప్‌లైన్ నవీన్ పాల్గొన్నారు.

## మార్చి నాటికి నిర్మాణాలు పూర్తికావాలి

**సారవకోట, సెప్టెంబరు 27 (వార్త):** 2025 మార్చి నాటికి ప్రభుత్వం ద్వారా మంజూరైన గృహాలు పూర్తి కావాలని సారవకోట మండల ప్రత్యేకాధికారి మంద లోకనాదం సూచించారు. శుక్రవారం ఎంపీడీవో మోహన్ కుమార్‌తో కలిసి మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ప్రభు త్వంలో మంజూరై ప్రారంభించిన ఇల్లు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు.

## క్రీడాకారులకు అభినందన

**పోలాకి, సెప్టెంబరు 27 (వార్త):** రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ, పీటీ ఉపాధ్యాయుడు నీలం శుక్రవారం అభినందించారు. పోలాకి మండలం ఏపీ మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు ఇటీవల జిల్లాలో పలు క్రీడలలో గెలుపొందారని తెలియజేశారు. ఈ క్రమంలో ఝాన్సీ, వినీత్ కుమార్, భాను, చందు వివిధ విభాగాలలో గెలుపొందారని తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ విద్యార్థులు విజయం సాధించాలన్నారు.

## పోలింగ్ కేంద్రాల పెంపునకు చర్యలు

**హిరమండలం, సెప్టెంబరు 27(వార్త):** పోలింగ్ కేంద్రాల పెంపునకు నివేదికలు తయారు చేయనున్నట్లు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ బి.వెంకటరమణ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ మాట్లాడుతూ సుభలాయ్ పునరావాస కాలనీ పోలింగ్ కేంద్రం-291లో 1646 ఓటర్లు ఉన్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1500 మంది ఓటర్లు ఉండాల్సి ఉందన్నారు. రెండు పోలింగ్ కేంద్రాలు విడతీసేందుకు రాజకీయ నాయకులు అనుమతులు అవసరమన్నారు. దీనిపై సరైన అభిప్రాయాలను అందజేసినట్లయితే నివేదికలను జిల్లా కలెక్టర్‌కు పంపించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు, మండల వైసీపి నాయకులు అంధవరపు వెంకటసురేష్, మీసాల వెంకటరామకృష్ణ పాల్గొన్నారు.

## సారవకోట ఎంపీడీవోగా మోహన్ కుమార్

**సారవకోట, సెప్టెంబరు 27 (వార్త):** సారవకోట ఎంపీడీవోగా పీవీవీ మోహన్ కుమార్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన జి.రాంబాబు విశాఖపట్టణానికి బదిలీ కావడంతో మోహన్ కుమార్‌ను నియమించారు. ఈయన సరుబుజ్జిలి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

**జలుమూరు:** జలుమూరు మండలం ఎంపీడీవోగా అప్పలనాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

## కేళీలతో వరి పంటకు నష్టం

**జలుమూరు, సెప్టెంబరు 27 (వార్త):** వరి పంటకు కేళీలతో నష్టం వాటిల్లుతుందని జలుమూరు మండలం వ్యవసాయశాఖ అధికారి సురేశ్ కుమార్ తెలిపారు. పైరు పిలకలు పెట్టడం పూర్తి చేసుకున్న తర్వాత మొక్కల ఎత్తు, రంగు ప్రకారం వాటిని తీసి వేయాలన్నారు. పూత దశలో చాలా ముందుగా, ఆలస్యంగా వచ్చినవి గింజలు గట్టిపడిన దశలో రంగు, పరిమాణం లక్షణాల ప్రకారం తొలగించ వచ్చన్నారు.

## యథేచ్ఛగా ఇసుక తరలింపు

**నరసన్నపేట, సెప్టెంబరు27 (వార్త):** గోపాలపెంట, బుచ్చిపేటలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టపగలే ఇసుక ట్రాక్టర్లతో తరలిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ప్రశ్నిస్తే దిబ్బ ఇసుక అంటున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బసివలస పాఠశాల తనిఖీ

**నరసన్నపేట, సెప్టెంబరు 27 (వార్త):** నరసన్నపేట మండలం బసివలస ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఉదయం మండల విద్యాశాఖ అధికారులు దాలినాయుడు, శాంతారావు తనిఖీ నిర్వహించారు. పిల్లల సామర్థ్యాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాబురావు, ఉపాధ్యాయులు అప్పయ్య, సీఆర్ ఎంటీలు, పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించాలి

**సారవకోట, సెప్టెంబరు 27 (వార్త):** అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని సీడీపీవో కామాక్షి సూచించారు. శుక్రవారం సారవకోట మండల కేంద్రంలోని సారవకోట అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ మీటింగ్లో పాల్గొన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు ప్రీ స్కూల్ విద్యా భోధన చేయాలని, గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు టీహెచ్ఆర్ పంపిణీ చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే ఎంజీఆర్‌ను కలిసిన ఫారెస్ట్ రేంజర్



పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త): పాతపట్నం ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్‌గా ఇటీవలే బదిలీపై వచ్చిన పి.అమ్మన్ నాయుడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫారెస్ట్ సిబ్బందితో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.

# శ్రీవారి లడ్డుపై రాజకీయమా...?

### జనసేన పలాస సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు



పలాస, సెప్టెంబర్ 27 (వార్త): ఆంధ్ర ప్రజలు కోసం గత కొన్నేళ్లుగా రైతులకు పీడిత ప్రజలు కోసం పాటు పడుతున్న జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై తప్పుగా వైసీపీ అవాకులు చావకులు చేస్తున్న వారిపై పలాస జనసేన పార్టీ సమన్వయ కర్త డాక్టర్ దుర్గారావు మండి పడ్డారు. ఈ మేరకు శుక్రవారం వారము తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి..ప్రాయశ్చిత్తంగా పలాసలో జనసేన శాంతి హోమంలో జనసేన సమన్వయ కర్త డాక్టర్ దుర్గారావు పాల్గొన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రసాదం లడ్డు తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలను వాడి అపవిత్రం చేసిన దానిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పలాస నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ దుర్గా రావు రెండవ రోజు నియోజకవర్గంలో పలాస పట్టణం, ఉల్లాస పేటలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రాయశ్చిత్త శాంతి హోమం నిర్వహించారు. ఈ ప్రాయశ్చిత్త హోమంలో జనసేన నాయకులు దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, నందిగామ ధర్మారావు అర్జీ తులసిరావు, అర్జీ నీలాచలం, అర్జీ నాగేశ్వరరావు, గోరకల ఢిల్లీ శ్వరరావు, గోరకల హేమా రావు, గోరకల సునీల్ కుమార్ కలిసేట్టి శివకుమార్, గోరకల మోహన రావు, బత్తిని దిలీప్ కుమార్, కోనేటి చిన్నారావు, సురంగి సురేష్ పాల్గొని పవన్ కళ్యాణ్ దీక్షకి మద్దతు తెలిపారు. గోవింద నామాలు స్మరిస్తూ, ఏడుకొండల వాడా మమ్మల్ని క్షమించయ్యా అంటూ వేడుకున్నారు. హోమం అనంతరం డాక్టర్ దుర్గారావు మాట్లాడుతూ తిరుమలలో వందల సంవత్సరాలగా, సాంప్రదాయ బద్ధంగా ఇస్తున్న మహాప్రసాదం లడ్డూను అపచారం చేయడం దురదృష్టకరమని, శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యితో కలిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా హోమం చేశామన్నారు. వైసీపీ పాలనలో టీటీడీ బోర్డు నిర్వహించిన తీరు సరిగ్గా లేదని, బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

## మాజీ సర్పంచ్ పొట్నూరు ఔదార్యం

### నీటి నిల్వ దారి మళ్లింపు



గార, సెప్టెంబర్ 27 (వార్త): గార మండలం కళింగపట్నం పంచాయతీ, ముఖ్య రహదారి నుంచి చిన్న పల్లిపేట, రాధాకృష్ణ పేట రహదారిలో గత మూడు రోజులుగా భారీ వర్షాల కారణంగా రెండు గ్రామాలకు నీరు నిల్వ ఉండటంతో వృద్ధులు, విద్యార్థులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని గమనించిన కళింగపట్నం మాజీ సర్పంచ్ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పొట్నూరు కృష్ణమూర్తి ఆ ప్రాంతంలో నీరు నిల్వ లేకుండా ఆయన తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో వర్షపు నీటిని దారి మళ్లించారు. దీంతో చిన్న పల్లిపేట, రాధాకృష్ణ పేట ప్రజలు మాజీ సర్పంచ్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మజ్జి సింహాద్రి, గయా రమేష్, తమ్మిన రమణ, గ్రామ సచివాలయ సెక్రెటరీ బి.కిషోర్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటల పోటీల్లో

# వంగర విద్యార్థుల ప్రతిభ



వంగర, సెప్టెంబర్ 27 (వార్త): అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా "సేవ్ ద గర్ల్ చైల్డ్ " థీమ్‌తో వంగర మండల కేంద్రం వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి "డిబేట్, వ్యాసరచన" "చిత్రలేఖనం" పోటీలు నిర్వహించారు. ఈ మండస్థాయి డిబేట్ పోటీల్లో వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తుంబల లావణ్య ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో మండలంలో కొప్పర జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థి టి.దీక్షిత్, తృతీయస్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో మండలంలో ఉన్నటువంటి హైస్కూల్ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానం ఎస్.దీప్తి, జడ్.పిహెచ్.ఎస్. వంగర విద్యార్థి ద్వితీయ స్థానం టి.ధీక్షిత, జడ్. పి. హెచ్. ఎస్, కొప్పర తృతీయ స్థానం కె.ధరణి, జడ్. పి. హెచ్. ఎస్, అరసాడ విద్యార్థి గెలుచుకున్నారు. డ్రాయింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలలో వంగర జెడ్పీ హెచ్ ఎస్ విద్యార్థులు ఏ. త్రివేణి, రెండవ స్థానాన్ని బి.సిద్ధు, మూడవ స్థానంలో అరసాడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జగదీష్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ముద్దాడ రమణమ్మ, ఎంఈఓ వై.దుర్గారావు, ఇంగ్లీష్ టీచర్ ఎస్.జయకృష్ణ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జడ్జీలుగా డి.సత్తిబాబు, ఎం.పార్వతమ్మ, టి.రవి, కె.మహేష్ వ్యవహరించారు.

## 1న రాజాంలో ప్రదర్శన



వంగర, సెప్టెంబర్ 27 (వార్త): అక్టోబర్ 1న రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జరుగు ప్రదర్శన, లేబర్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జరుగు ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరటి కట్ల ఆదినారాయణ, బొడ్రోతు గౌరు నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు వంగర మండలంలోని అరసాడలో కార్మికులతో శుక్రవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైములను వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ బోర్డును సమర్ధవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రామారావు, వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## కూటమితోనే సంక్షేమం

పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త): పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు శుక్రవారం తెంబూరు గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఇక ముందు ఇవ్వబోయే సంక్షేమ పథకాలు గురించి, హామీలు గురించి కూడా గ్రామ ప్రజలకు టిడిపి నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల మల్లేశ్వరరావు, కాకర్ల వెంకటరమణ, నందాన శ్రీనివాస రావు, మరియు సచివాలయ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## బాహుదా వంతెన నిర్మాణ పనులు

# వేగవంతం చేయండి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27, (వార్త): ఇచ్ఛాపురం బాహుదానదిపై ప్రజా సౌకర్యం కోసం నూతన బ్రిడ్జి నిర్మించాలని ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ నయిముల్లాను సీడాప్ మాజీ చైర్మన్ సాడి.శ్యాంప్రసాద్ రెడ్డి శుక్రవారం విజయవాడలో కలిసి వినతి పత్రం సమర్పించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. బ్రిటిష్ కాలంనాటి వంతెన ఏడాది క్రితం కూలిపోవడంతో ఆ బ్రిడ్జికు తాత్కాలిక మరమ్మత్తులు చేసి, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి ఇవ్వటంతో ప్రజలు, విద్యార్థులను అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి తరలించే రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ తాత్కాలిక మరమ్మత్తుల వలన బ్రిడ్జి ఇంటిగ్రేట్ (సమగ్రత) తక్కువగా ఉండటం వలన ఇది ప్రజా సౌకర్యార్థం అంత మంచిది కాదని తెలిపారు. ఈ నూతన బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇక్కడ ప్రజలు సామాజిక, వ్యాపార, వ్యవసాయ, విద్య, వైద్య రంగాలకు ఉపయోగం జరుగుతుందన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నరసన్నపేటలో ఆగని అక్రమ నిర్మాణాలు



నరసన్నపేట, సెప్టెంబర్ 27 (వార్త): నరసన్నపేట పట్టణంలోని కాలేజీ రోడ్‌లో పలువురు అక్రమంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా అక్రమ నిర్మాణాలు ఆగకుండా యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పెదవి విరుస్తున్నారు.

## గ్రీవెన్స్‌లో వికలాంగుల సమస్యలపై వినతి



జలుమూరు, సెప్టెంబర్ 27 (వార్త): దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో వికలాంగుల సమస్యలపై కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శ్రీకాకుళం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు గురువెల్లి రమణమూర్తి వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందించారు. దివ్యాంగుల అంత్యోధాయ రేషన్ కార్డు, ఉచిత బస్‌పాస్, బ్యాటరీ సైకిల్స్, వ్యాపారం కోసం సబ్సిడీతో కూడిన రుణాలు, ప్రతి దివ్యాంగుడికి 3 సెంట్లు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు ఆర్ధిక సాయం కోసం వినతిలో పేర్కొన్నారు.

## విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ తప్పనిసరి

### జలుమూరు ఎంఈఓ మాధవరావు



జలుమూరు, సెప్టెంబర్ 27 (వార్త): జలుమూరు మండలం జానంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌ను శుక్రవారం ఎంఈఓ మాధవరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల పుస్తకాలను పరిశీలించి చేతిరాతపై, సబ్జెక్ట్స్‌పై అవగాహన కల్పించారు. పుస్తకాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, వంటశాల గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు.

## సారవకోటలో పారిశుద్ధ్య పనులు



సారవకోట, సెప్టెంబర్ 27 (వార్త): దేశవానిపేటలో నెహ్రూ యువ కేంద్రం వారి సౌజన్యంతో శుక్రవారం నరసన్నపేటలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ద్రాక్షాయిని మాట్లాడుతూ మహాత్ముని కలలను నిజం చేసి చూపించాలని, ప్రతి ఒక్కరూ చెత్తను వీధిలో వెయ్యకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రామారావుకి ఘన సన్మానం



జలుమూరు, సెప్టెంబర్ 27 (వార్త): ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు వినూత్న రీతిలో బోధనతోపాటు పరిసరాలను ఆహ్లాదకరంగా తయారుచేసి పాఠశాలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, గ్రామ ప్రజలను గ్రామంలోని విద్యావంతులను చేసి, పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పాఠశాల ఎన్రోల్మెంట్ కూడా గణనీయంగా పెంచి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరుప్రఖ్యాతలు సంపాదించి పెట్టినందుకు ఇటీవల కాలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.మెండ రామారావుని పాఠశాల యాజమాన్య కమిటి, గ్రామస్తులు స్థానిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి బి.మాధవరావు, స్థానిక బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుమాస్టర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి.హరిత, పాఠశాల ఉపాధ్యాయులు బి.సతీషకుమార్, సహిత విద్యా బోధకులు పి.రమేష్, పి. కృష్ణప్రసాద్, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో భగత్ సింగ్ జయంతి



సోంపేట, సెప్టెంబర్ 27 (వార్త): సోంపేట మండలం మామిడిపల్లిలో భగత్ సింగ్ 118వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భగత్ సింగ్ గ్రంధాలయ కమిటీ అధ్యక్షులు గొరకల. నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ కారుడు భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఉండాలని, ఆయన పేరుతో ఇక్కడ గ్రంధాలయం ఉండటం గ్రామస్తుల భావాలకు అద్దం పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మర్రి లోకనాథం, కార్యదర్శి గొరకల దొరబాబు, లక్కోజి రవికుమార్, రైతు సంఘం ప్రతినిధులు తెప్పల పాపారావు, నూకల సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు గొరకల సింహాచలం, పాతిని ప్రసాద్, రాజాం ధర్మరాజు పాల్గొన్నారు.

## కొంచాడ శ్రీపతిరావు సంస్మరణ సభ



### నివాళులర్పించిన సిరిపురం తేజేశ్వరరావు


పాతపట్నం, సెప్టెంబర్ 27 (వార్త): పాతపట్నం సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు తన బాల్యమిత్రుడు కొంచాడ శ్రీపతిరావు ఇటీవల స్వర్గస్తులైనందున వారి స్వగ్రామం తిడ్డిమి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొన్నారు. వారి బాల్యం నాటి స్మృతులను నెమరు వేసుకుంటూ వారి యొక్క అకాల మరణం వారి మిత్రబృందానికి తీరని లోటని వక్తలు కొనియాడారు. తేజేశ్వరరావు మాట్లాడుతూ వారి ఇరువురి స్నేహం బాల్యము నుంచి మొదలుకొని నేటి వరకు అనేక సన్నివేశాలను నెమరు వేసుకుంటూ వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పురుగుల మందుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఎంఏఓ



నరసన్నపేట, సెప్టెంబర్ 27 (వార్త): నరసన్నపేట పట్టణంలోని కాలేజీ రోడ్డు వద్ద గాయత్రి సీడ్స్ షాపును మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ సునీత శుక్రవారం తనిఖీ చేశారు. రైతులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీకి మించి ఆధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. గడువు ముగిసిన పురుగుమందులను గొయ్యి తీసి దూరంగా పాతిపెట్టాలన్నారు. పురుగు మందుల నమూనాను సేకరించి పరీక్షా కేంద్రానికి పంపామన్నారు.

## పోలింగ్ బూత్‌ల చేర్పులు, మార్పులపై సమీక్ష



నరసన్నపేట, సెప్టెంబర్ 27 (వార్త): నరసన్నపేట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ నాయకుల ప్రతినిధులతో ఆర్.ఓ రామ్మోహన్‌రావు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల మార్పులు, చేర్పులపై సమగ్రమైన సమాచారం కావాలని కోరారు. ఓట్లు తొలగింపు, చేర్పులపైనా చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, వివిధ రాజకీయ నాయకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413